

# టెలిఫోన్ కథలు

## ఎవరు మాట్లాడుతున్నారో ముందు తెలుసుకో

"హలో...అరుంధతీ! సాయంత్రం ఆరుగంటలకు పబ్లిక్ గార్డెన్ దగ్గరకి రా...."

"........."

"ఏమిటి మాట్లాడవ్? సాయంత్రం తప్పకుండా రా...నీ కోసం ఎదురు చూస్తూంటాను".

"........."

"ఏమిటి మాట్లాడవ్...నిన్న మా ఆఫీసర్‌గాడు అర్జంటు పనంటూ కూర్చోపెట్టేశాడు. అందుకని రాలేకపోయాను....ఈరోజువాడింకా రాలేదు. అందుకే ధైర్యంగా చేశాను...పెట్టేస్తాను...మా పీనుగ ఏ నిముషానైనా రావచ్చు. ఈ ఆఫీసు ఫోను వాడి సొంత ఫోననుకుంటాడు. ఎవరయినా ఇక్కణ్ణించి ఫోన్ చేస్తే భరించ లేడు...పెట్టేస్తాను. ఒక్కసారి మాట్లాడు..."

"........"

"మిమ్మల్నేనండి టెలిఫోన్ ఆపరేటర్ గారూ.... మీకు ఫోన్ చేయడానికి ఇబ్బంది వుండదుగాని నాకు చాలా ఇబ్బంది...ప్లీజ్... కోపాన్ని వదిలిపెట్టినవ్వుతూ ఏదైనా ఒక్కముక్క మాట్లాడు. మా ఆఫీసరు వెధవ వచ్చేస్తాడు.... ప్లీజ్...."

"ఎవరా నువ్వు?"

"నువ్వెవరివిరా....నా అరుంధతికి ఫోన్ చేస్తే మధ్యలో నువ్వెలా వచ్చావ్...వచ్చినవాడివి నోరుమెదప కుండా నేను మాట్లాడేదంతా ఎలా విన్నావ్...?"

"నీకు మీ ఆఫీసర్ మీద ఎంత ప్రేముందోతెలుసు కుందామని...."

"నాకు మా ఆఫీసర్‌మీద ప్రేముందో, అరుంధతి మీద ప్రేముందో తెలుసుకోవడానికి నువ్వెవడివిరా..."

"నేనెవర్నా....ఈ ప్రశ్నకు జవాబు చెప్పే ముందు ఒక చిన్న సందేహం తీర్చు...."

"తొందరగా అడుగు మళ్ళీ మా ఆఫీసర్ గాడు వచ్చేస్తాడు....

"రాడుగాని తొందరపడకు...."

"నీకెలా తెల్సు....?"

"నాకన్నీ తెల్సు...మీ ఆఫీసులో అందరూ మీ ఆఫీసర్ని నీకు లాగానే తిడతారా?"

"భలే సందేహమొచ్చిందయ్యా నీకు...మా ఆఫీసులో మా ఆఫీసర్‌గాణ్ణి తిట్టని వెధవుండడు..."

"మరతనిముందుఅందరూ అంత అతివినయాలు నటిస్తారేం?"

"ఎవరు చెప్పారు నీకు అతివినయాలు నటిస్తారని? అది పచ్చి అబద్ధం...!"

"కాదు పరమ నిజం!"

"మా ఆఫీసులో విషయాలు నాకన్నా నీకు ఎక్కువతెల్సా?"

"తెల్సు..."

"మరయితే అందరూ మీ ఆఫీసర్ గురించి ఇలాగే వాగుతారా అని నన్నెందుకు అడిగావ్?"

'నాముందు ఎలా మాట్లాడుతారో నాకు తెల్సు గాని...నా వెనుక ఎలా బిహేవ్ చేస్తారో నాకు తెలీదుగా..."

"మీరు....మీరు....."

"మీ ఆఫీసర్ని...బాగా జలుబుగావుంది ఆఫీసుకి కొద్దిగా ఆలస్యంగా వస్తానని హెడ్‌క్లర్క్‌కి మెసేజ్ ఇద్దామని ఫోన్ చేశాను...నువ్వెత్తావ్ ఫోన్...."

"అయినా నాఫోన్ దగ్గర నువ్వెందుకు వున్నావ్?"

"నేను....నేను...."

"అరుంధతికి ఫోన్ చేయాలని వచ్చివుంటావ్..."

"అవున్సార్...నేను అరుంధతి ఫోన్ నెంబర్ డయల్ చేశాను....అందుకే మీరు ఫోన్ మీదకి వస్తారని అనుకోలేదు...."

"నువ్వు డయల్ చేసిన నెంబర్ నీకందకుండా నానెంబర్ నాకు అందడంవలనే నీ నిజస్వరూపం తెలిసింది...దొంగతనంగా ఫోన్ చేయగానే సరిపోద య్యా...మాట్లాడబోయే ముందు అవతల ఎవరు మాట్లాడుతున్నారో తెల్సుకోవడం మంచిది"

"అదికాదు సార్....సారీ సర్....

"ఆ విషయాలన్నీ నేను ఆఫీసుకి వచ్చిన తర్వాత చెబ్దువుగాని ముందు ఫోన్ పెట్టేయ్.."

— పెమ్మరాజు సంధ్యారాణి

## గోపాళం భేళాళం

"ప్రతీ ఆటలోనూ ప్రథముడిగా గుర్తింపు పొందిన అంతర్జాతీయ వ్యక్తి ఎవరు"?

రాబర్ట్ క్లైవ్!



"నోటి కొచ్చినట్లు వాగకు ఆలోచించు"

'ఏడవ్"

"కరెక్ట్! మరో ప్రశ్న—వంద రూపా యల నోటును రెండుగా చేయటం ఎలా?"



"రెండుగా చింపటమే"

శభాష్ బిడ్డా!

—మెజీషియన్ బి.వి.పట్టాభిరామ్